

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,29 మే 2025

8 పేజీలు


### మంత్రి కందుల దుర్గేష్ చొరవతో

# రహదారులకు మహర్దశ

- నిడదవోలు నియోజవర్గంలో 11.60 కి.మీల 4 రోడ్ల పనులకు రూ.7.37 కోట్ల నాబార్డు నిధులు మంజూరు
- రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్
- రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్



**పెరవలి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి,శాసనసభ్యులు కందులదుర్గేష్‌చొరవతో నిడదవోలు నియోజక వర్గంలో 11.60కి.మీల 4రోడ్ల పనులకు రూ.7.37 కోట్ల నాబార్డు నిధులు మంజూరు అయ్యాయి.ఈనేపథ్యంలో ఉండ్రాజవరం మండలం లోని పైడిమర్ర-సత్యవాడ,పెరవలి మండలంలోనికానూరు- నడుపల్లి కోట,కాపవరం-కొత్తపల్లి అగ్రహారం, నిడదవోలు మండలంలోని సింగవరం-నందమూరులో రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు నియోజక వర్గాల పరిధిలో రహదారుల అభివృద్ధి నిమిత్తం నాబార్డు ద్వారా 38.61కిలో మీటర్లమేర 13రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టేందుకు

- తరువాయి 2లో..

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై

# కలెక్టర్ సమావేశం

**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ఈనెల 31వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాలలో పర్యటన విజయవంతం గావించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు అధికారుల సమన్వయంతో పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై విధులుబాధ్యతలనుకేటాయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఉపాధిహామీ వేతన కూలీలకు

- తరువాయి 2లో..






### ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా

# అభివృద్ధి చెందాలి

-కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజానగరం,మేజర్‌న్యూస్ :** బుధవారం సాయంత్రం రాజానగరం మండలం, కానవరం గ్రామము నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ఫ్,ఆధ్వర్యంలో మహిళా సంఘాల జీవనోపాదుల అభివృద్ధి నిమిత్తము వార్షిక ఋణ జీవనోపాధుల ప్రణాళికనుతయారు చేసుకొనే విధానాన్ని పర్యవేక్షించు నిమిత్తం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గ్రామ సభకు హాజరై మహిళా సంఘ సభ్యులతో చర్చించడం,తగిన సూచనలు చేయడం జరిగింది.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ,ప్రతిమహిళా పారిశ్రామిక వేత్తగా అభివృద్ధి చెందాలన్నారు.అందులో భాగంగా అందుబాటులోఉన్న వనరులను ప్రభుత్వ పథకాలను అందిపుచ్చు కోవాలన్నారు. అవసరమైన నైపుణ్యాభివృద్ధి కోసంతగిన శిక్షణ పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.తద్వారా మెరుగైన కుటుంబ అభివృద్ధితో పాటు పలువురికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ప్రతి మహిళా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారిత పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు బ్యాంక్ లింకేజ్, స్త్రీనిధి, ఉన్నతి,సామాజిక పెట్టుబడి రుణాలను,విరివిగా పొందాలని అందుకు ఇటువంటి ముందస్తు వార్షిక ఋణ ప్రణాళికలు ఉపయోగపడుతుందని తెలియజేశారు. సందర్భంగా మహిళాసంఘసభ్యులు మాట్లాడుతూ మెరుగైన జీవనోపాధి కోసం ముందస్తు కార్యాచరణ ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఇటువంటి విధానము వలన సంఘ సభ్యులైన వారికి ఎప్పుడు ఎవ్వరికి

- తరువాయి 2లో..

### కాకినాడలో ఘనంగా

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా పౌరాణిక, జానపద చిత్రాల్లోని సన్నివేశాల ఏకపాత్రాభినయం ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ..
- సినీ, రాజకీయ విశేషాలతో కూడిన ప్రత్యేక ఫోటో గ్యాలరీ ప్రదర్శన

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సినీ కళా పోషకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నందమూరి తారకరామారావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. బుధవారం విశ్వవిఖ్యాతనటసార్వభౌమ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్‌లో

- తరువాయి 2లో..




### ఘనంగా దత్త పాదుకా

# ప్రతిష్ఠా మహోత్సవం

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయంలో సాలగ్రామ శిల దత్త పాదుకా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం దత్తాత్రేయ స్వామివారికి ప్రాతఃకాలార్చన అనంతరం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం,పరిషత్ ప్రాయ శ్చిత్తం, పంచగవ్య ప్రాశన, రక్షాబంధనం, రుత్విక్ వరుణ, మంటపారాధన, అంకురార్పణ, దత్త మూల మంత్ర జపం, మధ్యాహ్నం మూలమంత్ర హెూమం, సాలగ్రామ శిలపాదుకలకు జలాధివాసం, క్షీరాధి వాసం,ధాన్యాదివాసం, పుష్పాదివాసం, శయ్యాది వాసం, నిర్వహించి నీరాజనం మంత్రపుష్పాలు





సమర్పించారు. బుధవారం ఉదయం స్వామికి ప్రాతఃకాలార్చన నిర్వహించి 08.25 నిమిషములకు గర్భాలయంలో వేద మంత్రాలు, మంత్రోచ్చారణలు నడుమ దత్త న్యాసం చేసి పాదుకలు ప్రతిష్ఠ చేసి కళాన్యాసం గావించి

- తరువాయి 2లో..

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశం

**మొదటిపేజి తరువాయి**

సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ ఇతివృత్తంగా కార్యక్రమం ఉం టుందని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనలో పింఛన్లుపంపిణీ, ప్రజావేదిక వద్ద పి4 బంగారు కుటుంబాల ను మార్గదర్శకులకు దత్తత నిచ్చే కార్యక్రమం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పూడిక తీత పనులను పరిశీలిస్తారన్నారు. తదుపరి ప్రజావేదిక ప్రసంగ కార్యక్రమం, చివరిగా పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఉంటాయన్నారు.విధులు నిర్వర్తించే అధికారులకు లొకేషన్ మ్యాప్‌లను షేర్ చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి పర్యటన ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో వానపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనలో ఉత్పన్నమైన సమన్వయ లోపాలు పునరావృతం కాకుండా అధికారులు మరింత సమర్థవంతంగా వ్యవహరించి పర్యటన విజయవంతం చేయాలన్నారు. డిఆర్‌డిఏ పిడి, ప్రజావేదిక వద్ద క్రౌడ్ మేనేజ్మెంట్, డిఎల్‌డివో చెయ్యేరు గ్రామంలో బంగారు కుటుంబాలకు ఆర్థిక స్థితిమంతులైన మార్గదర్శకులను ఎంపిక చేసి దత్తతను తీసుకునేందుకు వివరాలను సీఎం అధికారులకు అందించ డంతోపాటుగా ఇరు వర్గాలవారు ప్రజా వేదిక వద్దకు హాజరయ్యే విధంగా చర్యలు గైకొనాలన్నారు.వాహనాల పార్కింగ్ కొరకు బాధ్యతలను అధికారులకు అప్పగించారు. ప్రజావేదిక వద్ద పిజిఆర్ఎస్ వేదిక డిఎల్‌డిఓ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అంబులెన్సులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద రామచంద్రపురం ఆర్డీవో వారు ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. బారికేడింగు ఆర్‌అండ్‌బి అప్రోచ్ రోడ్లు నేల చదును ఏర్పాట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, బయో టాయిలెట్లు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య ఏర్పాట్లు మూడు చోట్ల చేపట్టాలన్నారు. నిరంతరాయంగా మూడు చోట్ల విద్యుత్ సరఫరా చేయాలని అదేవిధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ట్రాన్స్కో అధికారులు ఆదేశించారు. ఆర్డిఓ అమలాపురం ఎడిషనల్ ఎస్పీ, కాన్వాయ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. డిఐపిఆర్ఓ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సౌకర్యార్థం బస్సు సౌకర్యం రవాణా శాఖ అధికారుల సమన్వయంతో కల్పించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విధులు కేటాయించిన ఉద్యోగులకు, పాత్రికేయులకు పర్యటన పాసులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారులు త్రాగునీటి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. అగ్నిమాపక విపత్తుల స్పందన సిబ్బంది అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఓ ముఖ్య అతిథులకు ప్రసంగ సందేశం ప్రతులను రూపకల్పన చేయాలన్నారు. జిల్లా సహకార అధికారి లైజన్ అధికారిగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా 5 వేల మంది రైతులతో వివిధ మండల కేంద్రాలలో సుమారు 200 మంది రైతులతోఉదయం 7గంటలనుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రైతులతో సామూహిక యోగా కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారుల సమన్వయం అత్యంత ముఖ్యమని ఆ దిశగా అధికారులంతా ఎటువంటి సమన్వయ లోపాలకు తావులేకుండా సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో రహదారులకు మహర్ధశ

**మొదటిపేజి తరువాయి**

రూ.24.62 కోట్ల అంచనాతో నిధులు మంజూరు కాగా కేవలం నిడదవోలు నియోజకవర్గంలో 4రోడ్లకు ఈమేర నిధులు రావడం లో మంత్రి దుర్గేష్ తీవ్రంగా కృషిచేశారు.ఆయా రహదారుల దుస్థితిని గమనించిన మంత్రి దుర్గేష్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి తద్వారా రోడ్డు పనులకు నిధులు విడుదల చేయించడంలో తనదైన మార్క్ చూపారు.నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను బాగుచేసే దిశగా కృషి చేస్తున్నారు. నాబార్డు నిధులు మంజూరు అయిన వెంటనే విషయాన్ని ప్రజలకు తెలుపుతూ రహదారులు అభివృద్ధికి చిహ్నాలు అని మంత్రిదుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వానికి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## వెంకన్న ఆలయ పరిసరాల్లో చోరీల బెడద

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో చోరీల బెడద ఎక్కువయింది. దీంతో భక్తులు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల స్వామివారి కళ్యాణం సమయంలో గ్రామంలో ఒక ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బంగారం నగదు దోచుకున్న సంఘటనలు ఉన్నాయి. శనివారం రోజుల్లో అయితే ఆలయ పరిసరాల్లో దొంగలు కలియతిరుగుతున్నారు.దీంతోభక్తులు ఆడలెత్తి పోతున్నారు. సెల్‌ఫోన్లు, బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్ళిపోతున్నారు. ఇటీవల తాజాగా అన్నదాన సత్రంలో విలువైన లేప్టాప్ ఒకటి చోరీకి గురైంది. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావుచోరీకిగురైన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. స్వామివారి దర్శనాలకు చూపించిన శ్రద్ధ చోరీలకు పాల్పడుతున్నవారిపై చూపిస్తే భక్తులకు ఎంతో మేలు చేసిన వారవుతారు, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# పెరవలి మండల వ్యాప్తంగా ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**పెరవలి, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా మే 28వ తేదీ బుధవారం పెరవలి మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెరవలి మండల కేంద్రంలో నిడదవోలు నరసాపురం రహదారి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల రాణి, తెదేపా నాయకులు బొడ్డు రామాంజనేయులు, సలాది శ్రీహరి, బట్నం రవిబాబు, ననుబోలు రాధాకృష్ణ, పంపన మా వళ్ళు, మాణిక్రెడ్డి మురళీకృష్ణ తదితరులపార్టీ నేతలు, అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. కానూరు లోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి కానూరు చుట్టుపక్కల గ్రామాల నాయకులతోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు సాయిబాబా ఆలయం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు, తెలుగు సమాజానికి అందించిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, "ఎన్.టి.ఆర్ జీవితం ఈతరం యువతకు ఆదర్శం. ఆయన అందించిన సంక్షేమ పథకాలు, ప్రజల కోసం చేసిన పోరాటం మరువలేనివి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, వైనాట్ సంస్థల అధినేత జుజ్జవరపు





వెంకటరాయుడు, బూరుగుపల్లి నారాయణరావు, శిరిగినీడి శేషగిరిరావు, కొమ్మిశెట్టి బూరయ్య, యడ్ల చంటి, 5వ వార్డ్ మెంబర్ బూరుగుపల్లి రాజు, కారింకి సత్యనారాయణ మరియు టిడిపి, జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా అభివృద్ధి చెందాలి

**మొదటిపేజి తరువాయి**

రుణము అవసరమో? ఎంత అవసరమో?ముందస్తు ప్రణాళిక ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు.మాకు గల ఆసక్తి అనుగుణంగా చర్చించి, సంఘ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకోవడం, తగిన రుణాలను పొందడానికి మంచి అవకాశముగా ఉంటుందని, ఈ విషయంలో అధికారులు సిబ్బంది సూచనలు సలహాలు పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్టు డైరెక్టర్, డి.ఆర్.డి.ఏ యన్.వి.వి.యస్.యన్ మూర్తి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు ఏ.శ్రీనివాస రావు, ఇ. శ్రీనివాస బాబు, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ జి. సునీత, క్లస్టర్‌కో–ఆర్డినేటర్‌లుమరియుఇతరక్లస్టర్‌కో–ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## కాకినాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మొదటిపేజి తరువాయి**


ఆయన జయంతి వెడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు సినీ, రాజకీయ ప్రస్థానంలోని విశేషాలతో కూడిన ఫోటో గ్యాలరీని జేసీ, డీఆర్వో, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి తిలకించారు. అనంతరం బాలభవన్ విద్యార్థులు ఆలపించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ..పాటతో కార్యక్రమం ప్రారంభం కాగా, నందమూరి తారక రామారావు పౌరాణిక చిత్రాల్లోని ముఖ్య ఘట్టాలను డీఎస్పీ.రావు చేసిన ఏకపాత్రాభినయం అలరించింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన నందమూరి తారక రామారావు విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం తనకు ఇష్టమైన నటనవైపు అడుగులు వేశారన్నారు. అనతి కాలంలోనే చలనచిత్ర రంగంలో ప్రవేశించి తన నటన నైపుణ్యంతో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమునిగా పేరు సంపాదించారని ఆయన కొనియాడారు. అంత మాత్రమే కాకుండా 1982లో రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి సంవత్సరం కాకుండానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిచి చరిత్ర సృష్టించారని ఆయన తెలిపారు. సినీ కళా పోషకుడిగా చలనచిత్ర రంగానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు అమూల్యమైన సేవలు అందించారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జేసీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. చలనచిత్ర రంగానికి సంబంధించి పౌరాణిక, జానపద, సాంఘిక పరమైన ఎన్నో చిత్రాల్లో నటించి తన నటనా నైపుణ్యానంతో ఆంధ్రలోకాన్ని అంతటిని అలరించారని ఆయన తెలిపారు. అదేవిధంగా రాజకీయ నేతగా పెను సంచనాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి కర్ణాలు, మున్సిబు వ్యవస్థలను తొలగించి నూతన మండల వ్యవస్థ స్థాపించి, రెవెన్యూ సేవలను ప్రజలకు చెరువు చేశారన్నారు. పేద ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కిలో రెండు రూపాయలకే బియ్యాం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల హృదయాల్లో జరగని స్థానాన్ని ఎన్టీఆర్ సంపాదించుకున్నారన్నారు. ఆయన జన్మదినాన్ని ప్రభుత్వం అధికారకంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని డీఆర్వో తెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గదుల సాయిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త పాదుకా ప్రతిష్ఠా మహోత్సవం

**మొదటిపేజి తరువాయి**

ప్రాణప్రతిష్ఠ చేయడం జరిగింది. అనంతరం షోడశోపచార పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి హోమ పూర్ణాహుతి సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో మహేంద్రవాడ జగదీష్ శర్మ చేతులమీదుగా నిర్వహించడం జరిగినది.

# పవిత్రమైన సాలిగ్రామములో విష్ణువు సన్నిధానం





కాకినాడ, మేజర్ న్యూస్ : పవిత్రమైన సాలిగ్రామంలో విష్ణు సన్నిధానం తప్పనిసరిగా ఉంటుందని ఇండియన్ బ్యాంక్ విశ్రాంత అధికారి పానుగంటి రామచంద్రరావు పద్మావతి దంపతులు అన్నారు. నేపాల్ దేశంలోని గండకీ నదిని దర్శించుకుని వచ్చిన అనంతరం స్థానిక కాకినాడ జర్నలిస్ట్ కాలనీలో ఉన్న సత్యదేవ మందిరాన్ని రామచంద్రరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని పవిత్ర యాత్ర విశేషాలను వివరించారు. గండకీ నది నేపాల్‌లోని ప్రధాన నదులలో ఒకటిగా మరియు భారతదేశంలో గంగానదికి ఎడమ ఒడ్డున ఉన్న ఉపనదిగా కూడా ప్రస్తావిస్తారన్నారు. ఈ గండకి నది 46వేల 300 కిలోమీటర్ల పరివాహక ప్రాంతం కలిగి ఉందన్నారు. నేపాల్‌లోనే ఎక్కువ భాగం ఈ నది పరివాహక ప్రాంతం కలిగి ఉండటంగొప్ప విషయం. హిమాలయాలలో గండకికి లోతైన లోయ కలిగి ఉండడం ప్రసిద్ధి చెందింది. ఈ దేశంలో 800 మీటర్లు అంటే సుమారు 26 వేల అడుగులు కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న మూడు పర్వతాలు ఉన్నాయి. ఈ నదిని నారాయణి నదిగా కూడా ఆ ప్రాంత వాసులు పిలుస్తారు. ప్రపంచంలోనే సాలిగ్రామాలు లభ్యమయ్యే నదిగా గండకి నది ప్రశస్తమైనది. నది పొడవునా అనేక రకాలు సాలిగ్రామాలు మనం దర్శించుకోవచ్చు. యాత్రకు వెల్లినవాళ్ళు ఈ నదిలో స్నానమాచరించి పెద్దలకు కార్యక్రమాలను కూడా చేయడం పరిపాటిగా వస్తోంది. ఈ సాలగ్రామాలలో విష్ణు యొక్క దశావతారాల సాలిగ్రామాలతో పాటు అనేక పేర్లు కలిగిన సాలిగ్రామాలు కూడా లభ్యమవుతాయి. ప్రముఖ దేవాలయాలలో వివిధ రకాల సాలిగ్రామాలను మనం చూడవచ్చును. ఇటీవల అయోధ్య రామ మందిరంలో బాలరాముని విగ్రహం భారీ సాలిగ్రామశిల నుండి తయారుచేసినదిగా పలువురు ప్రస్తావిస్తారు. ఈ భారీ సాలిగ్రామ శిలను అందించే సమయములో నేపాల్‌లోనే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అందించడమే కాక భారతదేశంలో దారి పొడవునా భక్తులు విశేష పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ప్రతిష్టానంతరం నేపాల్ జనక్‌పురి నుండి ప్రత్యేక కానుకలను అయోధ్య రామునికి భక్తులు సమర్పించుకున్న విశేషాలను మనం విన్నాము. సాలిగ్రామ శిల ద్వారా రూపొందించబడినఏ భగవంతుని రూపమైన విశేష సన్నిదానంతో పాటు భగవంతుని అనుగ్రహం భక్తులకు లభిస్తుంది. నేపాల్ యాత్రకు వెళ్లే వాళ్ళు తప్పనిసరిగా గండకి నదిని దర్శించుకోవడమే కాక పవిత్ర స్నానమాచరించడం మరియు సాలిగ్రామాలను సంగ్రహించడం ఆధ్యాత్మిక కార్యక్రమంగా భక్తులు చూస్తారు. సాలిగ్రామ దానం ఎంతో విశేషమైన దానాలలో ఉత్తమమైనదిగా అనేక పురాణాలలో ప్రస్తావించిన విషయాలను పానుగంటి రామచంద్రరావు వివరించారు. ఏ నదిలో లేని విశిష్టతను గండకీ నదిలో మనం ప్రత్యక్షంగా చూడవచ్చును. ఆ సాలిగ్రామాలను దర్శించుకున్నప్పుడు, స్పృశించినప్పుడు అలౌకిక ఆనందాన్ని పొందగలమని ఆయన అన్నారు. భారతదేశ పౌరులకు నేపాల్ దేశంలో సముచిత ప్రాధాన్యత కలుగచేయడమే కాక ఆ ప్రాంత విశేషాలను ఎంతో భక్తి శ్రద్ధలతో వివరించిన తీరు ఆ దేశం యొక్క ఆధ్యాత్మిక క్రమశిక్షణకు, భక్తుల పట్ల ఉన్న గౌరవాన్ని సూచిస్తోందని రామచంద్రరావు అన్నారు.

# ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేద ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని ఎంపీడీవో వెంకట్ రామన్ అన్నారు. రామారావు 102 వర్ధంతి సందర్భంగా మండలంలోని గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిలో రెండు రూపాయల పథకం ఆదరణ పథకంలు ప్రవేశపెట్టి ఎంతోమంది పేద ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ యు.చంద్ర శేఖర్, పరిపాలన అధికారి రామ స్వరూప్, మండల పరిషత్ కార్యాలయపు సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొనడమైనది.

# ఆకలి లేని సమాజం కొరకు మలబార్ కృషి అభినందనీయం



**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆకలి లేని సమాజం సృష్టించేందుకు., మలబార్ గోల్డ్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర సివిల్ సప్లైయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ పేర్కొన్నారు. కాకినాడ దేవాలయం వీధిలో గల మలబార్ గోల్డ్ షోరూంలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వర్డల్ హంగర్ డే పురస్కరించుకొని షోరూం డైరెక్టర్ అఖిల్ సత్యజిత్ నాయర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ పాల్గొనగా, విశిష్ట అతిధిగా రిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ శశిధర్ పాల్గొన్నారు. ముందుగా షోరూం మేనేజర్ సాయిశ్రీకాంత్ అతిధులకు స్వాగతం పలికారు. సభకు అతిధులను షోరూం మార్కెటింగ్ ఇన్చార్జీ పి.శ్రీరామ్ పరిచయం చేసారు. ఈ సందర్భంగా మలబార్ చారిటబుల్ చేపట్టిన హంగర్ ఫ్రీ వరల్డ్ గ్రామ్ వివరాలను మలబార్ డైరెక్టర్ అఖిల్ సత్యజిత్ నాయర్ వివరించారు. మలబార్ గోల్డ్ చారిటి ద్వారా దేశవ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమల వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అతిధులకు తెలియజేసారు. మలబార్ గ్రూప్ తమ సిఎస్ఆర్ కార్యక్రమాల కోసం ఈ ఏడాదికిగాను 150 కోట్లు కేటాయించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి రాష్ట్ర సివిల్ సప్లైయి కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమన్ని ప్రత్యేకంగా అభినందించారు. విశిష్ట అతిధిగా హాజరైన రిజనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ శశిధర్ మాట్లాడుతూ ఆకలి రహిత సమాజ స్థాపనకు మలబార్ గోల్డ్ చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. షోరూం మార్కెటింగ్ ఇన్‌చార్జ్ పి.శ్రీరాం మాట్లాడుతూ పర్యావరణ, సామాజిక పాలన సూత్రాల పట్ల మలబార్ గ్రూప్ బలమైన ప్రాథమిక నిబద్ధతను కలిగి ఉందన్నారు. అనంతరం హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రాం వాహనాలను అతిధులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ కస్టమర్స్, మలబార్ గోల్డ్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్జి గోవర్ధన్



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని బుధవారం కాకినాడ జిల్లా జడ్జి పి.గోవర్ధన్ శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# క్రీడల పట్ల యువత ఆశక్తి పెంచుకోవాలి

## – డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : చదువుతో పాటు క్రీడల పట్ల నేటి యువత ఆశక్తిని పెంపొందించుకోవాలని, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. బుధవారం పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ కార్యక్రమాన్ని డిసిసిబి ఛైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివదత్త, టిడిసి నాయకులు తుమ్మల నాని, వంగలపూడి దుర్గజీ, నీటి సంఘం ఉపాధ్యక్షులు జట్ల విజయ్‌బాబు, జట్ల రాంబాబు, బుజ్జి, రాచకొండ వెంకటేష్, పలువురు జనసేన నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిరస్మరణీయుడు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చరస్మరణీయుడిని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు నగర పంచాయతీ పరిధిలో పలుచోట్ల వైభవంగా నిర్వహించారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ ఆలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద ఎన్ టి ఆర్ చిత్ర పటానికి చైర్ పర్సన్ సత్యవతి చలమయ్య చేతుల మీదుగా పూలమాలలు వేసి ఘనంగానే వాళ్ళు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జహహెూ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అలమండ మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల పట్ల అంకిత భావంతో మెలిగే వారిని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదానికి నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైభోగం సుబ్బారావు, పెద్ద సంఖ్యలో టీడిపి శ్రేణులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మెయిన్ రోడ్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మహానాడు కాదు దగానాడు




**– లోకేష్ ని జాకీలతో లేపడానికి చేస్తున్న ప్రయత్నమే**

**– వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి**

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మహానాడు పేరుతో టీడీపీ డ్రామా వేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. మంగళవారం రావులపాలెం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో ప్రజలకు ఏ హామీ నెరవేర్చకుండా డప్పుల కొట్టే కార్యక్రమంగా మహానాడును నిర్వహించారని ఎద్దేవా చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ అసలైనవారసులు మాన్సన్ హౌస్‌తాగిఇంటికి పరిమితమయితే, జూనియర్ ఎన్టీఆర్ ను అవసరానికి వాడుకుని కూరలో కరివేపాకులా యూజ్ అండ్ త్రో అని, అయోమయంలోకేష్‌నుపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాలనుకుంటున్న టీడీపీకి, ఆయన వర్కింగ్ ప్రెసిడెంట్ కంటే, కలెక్టింగ్ ప్రెసిడెంట్‌గా బాగా సెట్ అవుతారన్నది ప్రజాభిప్రాయమని అన్నారు. చంద్రబాబు పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానిపై కూడా నిలబడలేదని, కానీ జగన్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని చెప్పారు.అమరావతిఅనే భ్రమ రావతిని కడతానని చెప్పినచంద్రబాబు తానే కొత్త ఇల్లు కట్టుకున్నారని గుర్తుచేశారు. కరెంటు చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపిందని ఆయన విమర్శించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ అమరావతి కాంట్రాక్టులతో దోచేస్తుంటే ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గంలో దోచేస్తున్నారని, కడప కర్నూల్ నియోజకవర్గం చికెన్ షాపుల దగ్గర కేజీ కింద వసూలు చేస్తుంటే కొత్తపేట నియోజకవర్గంలో ఇక్కడ ఎమ్మెల్యే కరెంట్ మీటర్ ఇప్పించేందుకు లక్ష యాభై వేల రూపాయలు తీసుకున్నారని ఆరోపణ చేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ వదిలేసి ప్రజలకు ఏదో చేసేమని భ్రమల్లో ఉంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, జగన్ వైపు ప్రజల దృష్టి మళ్లిందని, ఇది చంద్రబాబు నాయుడుకి తెలుసని, కానీ ఏమీ చేయలేని పరిస్థితిలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే దగానాడని మహానాడుని కడపలో పెట్టి ప్రభుత్వ వ్యతిరేకతను మళ్లించేందుకే కార్యక్రమం చేశారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్ రాజ్, కుడుపూడి శ్రీనివాస్, దొమ్మట అర్జున్ రావు, ముసిని వెంకటేశ్వర్లు, తమ్మన శ్రీనివాస్, గొలుగురు ముని రెడ్డి, బొక్క ప్రసాద్‌తదితరపార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడలో ఐపిఎల్ ఫైనల్ ఫ్యాన్ పార్క్

**– సానా సతీష్ బాబు కృషి ఫలితం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్, రమణయ్యపేట వేదికగా రెండు ఐపిఎల్ ఫ్యాన్ పార్క్ ఈవెంట్లు జరగనున్నాయి. జూన్ 1న క్వాలిఫైయర్ 2, జూన్ 3న ఐపిఎల్ ఫైనల్. రాజ్యసభ ఎంపీ మరియు ఎసిఎ సెక్రటరీ అయిన మన సానా సతీష్ బాబు కృషితో ఈ సంవత్సరం, భారతదేశంలో జరుగుతున్న ఐపిఎల్ ఫైనల్ లైవ్ స్క్రీనింగ్ చూసే ఏకైక ఫ్యాన్ పార్క్ కాకినాడలో ఏర్పాటయ్యింది. ఈ ఈవెంట్లలో లైవ్ మ్యాచ్ స్క్రీనింగ్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు, డీజే సంగీతం, స్థానిక ఫుడ్ కోర్ట్స్, కుటుంబ వినోదం, వెర్చువల్ బ్యాటింగ్, ఫేస్ పెయింటింగ్, 3600 ఫోటో బూత్స్, ఉచిత ప్రవేశం, లక్కీ డ్రాలు ఉంటాయి.ఐపిఎల్ మ్యాచ్ ఫైనల్ స్క్రీనింగ్ ద్వారా మన కాకినాడ జిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణంగా భావిస్తూ, క్రీడా అభిమానులు, కుటుంబ సభ్యులు, యువత అందరూ కలసిఈక్రికెట్‌పండుగనుఘనంగా జరుపుకోవలసిందిగా కోరుకుంటున్నాను అనిసానాసతీష్‌బాబు తెలిపారు .కాకినాడ జిల్లా క్రికెట్ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుంది.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ - మువ్వ శ్రీనివాస్





**ఎటపాక, మేజర్ న్యూస్ :** తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వ శ్రీనివాస్ అన్నారు. నందమూరి తారక రామారావు 102వ పుట్టినరోజు వేడుకలను బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి మండల టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని, కిలో బియ్యం రెండు రూపాయలకే అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. నందమూరి తారక రామారావు లాంటి మహోన్నత మైన నాయకుడు చరిత్రలో మరొకరిని చూడలేము అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి దొంతు మంగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా పుల్లయ్య, చేకూరి సత్యనారాయణ, టీడీపీ నాయకులు గార్లపాటి చంద్రశేఖర్, మువ్వ రాము, దానే రాజు, దాడి ప్రవీణ్, నూతలపాటి నాగేశ్వరావు, పేరం దుర్గ ప్రసాద్, పోతుకుంట్ల మణికంత, పుట్టి శ్రీనివాస్, పుట్టి అప్పారావు, చుంచు వెంకటేశ్వరరావు, చేకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గియ నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు ఇన్‌చార్జి ఎంపిడిఓ ఎన్.సత్యనారాయణమూర్తి, డిప్యూటి ఎంపిడిఓ త్సలికి దొరబాబుల ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. దీనిలో భాగంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది బి.చంద్రశేఖర్, సుధాకర్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, మహేష్, రోజా, లీల, తదితరులు పాల్గొన్నారు.

## ఋతుక్రమం పరిశుభ్రత & పరిశుభ్రత దినోత్సవం..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఋతుక్రమం పరిశుభ్రత మరియు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా కృష్ణాలయం వీధి ప్రధాన వైద్యురాలు ఎం.సౌభాగ్య సరోజ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలు మేనిస్ట్రియల్ టైమ్‌లో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని, కుటుంబ సభ్యుల సఫోర్ట్ ఉండాలని చెపుతూ పీరియడ్స్ మీద ఉన్న అపోహలు, వాస్తవాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్వైజర్ ఎస్.విజయ లక్ష్మి ,ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ జొన్నలగడ్డకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలో గల ఆదిత్య యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న జొన్నలగడ్డ పవన్ రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వవిద్యాలయం మధ్యప్రదేశ్ నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ & ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వవిద్యాలయం, భోపాల్ మధ్యప్రదేశ్‌లో ఇఇఇ విభాగానికి చెందిన విభాగాధిపతి డా.ప్రతీక్ నిగమ్ నేతృత్వంలో మరియు కో.గైడ్ సంబల్పూర్ యూనివర్సిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒడిశాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్. డా. శుభ్రాంసు పధీ పర్యవేక్షణలో శీర్షిక : "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ పవర్ కన్వెర్టర్ టోపాలజి అండ్ కంట్రోల్ యాస్పెక్ట్స్ ఆఫ్ ఫోటో వోల్టాయిక్ మైగ్రోగ్రిడ్" అనే అంశంపై సమర్పించిన థీసిస్‌కుగాను ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మంచి సంస్కరణలతో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా, ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్లు డా. ఎ. రమేష్,డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్. డా. జి. సురేష్, విభాగాధిపతి డాక్టర్.వి.శ్రీనివాసరావు, డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు డాక్టర్ జొన్నలగడ్డ పవన్‌కు అభినందనలు తెలియజేశారు.

# ఏజెన్సీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవిత ఆశయంగా భావించిన మహనీయులు అన్న ఎన్టీఆర్ 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అని ఆయన అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనా రంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ఇవే మ ఘన నివాళులు ఈ కార్యక్రమంలో అడబాల బాపి రాజు, పెంటపాటి అనంత మోహన్, పాటోజు సురేష్, సలాది బాపిరాజు, వై నిరంజన్ దేవి, కారం సింహాచలం, పండ బాబి, పాకలపాటి సూర్యనారాయణ రాజు, దిట్టి జనార్ధన్, షేకే ఇబ్రహీం, ఎం.వీరబాబు, రవణ, బుడ్డిగ వరప్రసాద్, సురేష్, షేక్ మీరా, షేక్ రబ్బాని, కడపల గణపతి, మళ్లీనా రామకృష్ణ, అన్నికి అప్పారావు, పల్లాల మంగిరెడ్డి, వై.భూషకరం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దేవీపట్నం మండలంలో :ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి ముంద్రు మధుసూదన్ రావు దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల శ్రీనివాసులు మరియు సీనియర్ నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోళ్ల చంటిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి మనుగడ ఉన్నంతవరకు ఎన్టీ రామారావు పేరు చిరస్థాయిగా అందరి మనసులో నిలుస్తుందని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, ఏరియా ఇన్చార్జిలు అడబాల వీరభద్రరావు, పుట్టపలి మల్లేష్, నీటి సంఘం అధ్యక్షులు కీర్తి గంగరాజు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బ్రహ్మాజీరావు, ఎక్స్ ఎంపిటిసి రాంబాబు, ఎక్స్ సర్పంచ్ ఏసుబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, అరకు పార్లమెంటు విభాగ కార్యదర్శి కొత్తపల్లి అన్నవరం, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కాల బూరయ్య, రాచ శ్రీనివాస్ రెడ్డి, కొణుతుల బాబురావు, కొణుతుల చిట్టిబాబు, టైలర్ నాని, గన్నిశెట్టి వీరబాబు, పెనుమచ్చి తేజ, కొల్లు నాని, అడబాల వెంకన్న, కొణుతుల పెంటయ్య, పత్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు యువకులు అరెస్ట్



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : రావులపాలెం మండలంలోని ఊబలంక గ్రామంలో గంజాయి విక్రయానికి ప్రయత్నిస్తున్న ఏడుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 5,000గా పోలీసు వర్గాలు తెలిపాయి. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి బి.కృష్ణరావు ఐపీఎస్ ఆదేశాలతో, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో, రావులపాలెం పోలీసులు ఈ దాడిని చేపట్టారు. ఇన్స్పెక్టర్ ఎం.శేఖర్‌బాబు, ఎస్ఐ నాయుడు రాము, ఇతర సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో, ఉబలంక గ్రామంలో ఏటిగట్టు పక్కన ఉన్న రావిచెట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గంజాయి తాగేందుకు, విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్టు పోలీసులకు తెలిసింది. ఊబలంకకు చెందిన సత్తి భాస్కర వీరరెడ్డి అలియాస్ బాచి, పెసంగి సింహాద్రి అలియాస్ నాని, రావులపాలెంనకు చెందిన సిరిగినీడి పవన్, సత్తి వీర సత్య సాగర్ రెడ్డి, మల్లిడి కిరణ్ రెడ్డి, మెర్లపాలెంనకు చెందిన వాసంశెట్టి చంద్ర మౌళి, ర్యాలీకి చెందిన మామిడిపల్లి నాగరాజులపై రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు (నెం:179/2025) నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రంధాలయంలో విద్యార్ధులకు ప్రత్యేక విజ్ఞాన తరగతులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్ధులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గ్రంధాలయ సిబ్బంది సింగం **బుల్లియ్య**, విద్యార్ధులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు



**ఎటపాక, మేజర్ న్యూస్** : రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 102వ జన్మదిన వేడుకలు త్రిపురపెంటవీడు గ్రామ కమిటీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులందరూ పూజలు చేసి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. తదనంతరం కేక్ కటింగ్ చేసి వికలాంగులకు పండ్లు పంచి పెట్టి 100 మందికి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి మనుగడ ఉన్నంతవరకు ఎన్టీ రామారావు పేరు చిరస్థాయిగా అందరి మనసులో నిలుస్తుందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పూరేటి వెంకన్న, నలజాల శ్రీనివాస్, రావి విజయ్, తుమ్మలపల్లి రవి, కుసుమరాజు రత్నం, కుచ్చులపాటి పెద్దోడు, కొయ్యల బుల్లయ్య, బైరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెండోవ రోజు కొనసాగిన థియేటర్ల తనిఖీలు



**- టికెట్స్ ధరలు, శానిటేషన్ నిర్వహణ, అల్పాహార, డ్రింక్స్ అధిక ధరలు గుర్తించాం**
**- నిబంధనలు పాటించని థియేటర్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తాం**
**- సంయుక్త కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**థియేటర్ యాజమాన్యాలు మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి. ధరల పట్టిక ప్రముఖంగా ప్రదర్శించాలని స్పష్టం చేశామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక గీతా అప్సర, శ్యామల, స్వామి థియేటర్ లను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అగ్ని మాపక అధికారి కె శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వి. రుక్కయ్య, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ పాపారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె. అన్నవరం, విద్యుత్, పోలీసు తదితర అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా వారితో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో సినిమా హాళ్ల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా థియేటర్ల నిర్వహణ తీరును క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 40 సినిమా థియేటర్లు ఉన్నాయని, రాజమండ్రి డివిజన్ లో 25 , కొవ్వూరు డివిజన్ లో 15 ఉన్నాయన్నారు. థియేటర్లలో ఆహార, పానీయాలు, ధరలపై నియంత్రణ ఉండాలనీ, టికెట్ల ధర పెంపు కావాలంటే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే ఆమేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలనీ స్పష్టం చేశామన్నారు. విద్యుత్ సరఫరా వైరింగ్ కు చెందిన ధృవీకరణ పత్రం , అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడం చేపట్టిన తనిఖీల నివేదిక, థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, అధిక ధరకు తినుబండారాలు, థియేటర్ ఫిట్ నెస్, ఫైర్ సేఫ్టీ, బ్లాక్ టికెట్ల వ్యవహారం, శానిటేషన్, నిర్వహణ వ్యవస్థ , త్రాగునీటి వసతి తదితర అంశాలపై తనిఖీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఏయే ప్రాంతాల్లో నిర్వహణ విషయంలో అలక్ష్యం వహిస్తున్నారో, ఎక్కడైతే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఉల్లంఘనకు పాల్పడడం జరిగిందో, గుర్తించి నోటీసులు జారీ చేయడం జరుగుతుందని జేసి చిన్న రాముడు తెలియచేశారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు





## – ఘనంగా ద్వితీయ వార్షికోత్సవం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవింద గిరి పై తిరుమల తిరుపతి దేవస్థానము వారు నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జేష్ట శుద్ధ ప్రయుక్త మృగశిర నక్షత్ర మందు బుధవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి ఉదయం 6: 00 గంటలకు సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఉదయం 7:00–8:00లకు తోమాల సేవ, సహస్రనామార్చన, మొదటి గంట, నిత్యపూజా కైంకర్యాలు ఉదయం 9:00 గంటలకు, మధ్యాహ్నం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచన, అంకురార్పణ, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ఠ, కుంభారాధన, విశేష హోమములు, పూర్ణాహుతి, స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శత (108) కలశస్నపన తిరుమంజనము చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలకు రెండవగంట,అక్షతారోపణం,ఆచార్య బహుమానం, సర్వదర్శనం, మధ్యాహ్నం 12:30గంటల నుండి 2:30 వరకు భక్తుల ఇచ్చిన విరాళములతో శ్రీవారి సేవకుల సేవతో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 5:00 గంటలకు మూడవ గంట నివేదన, సాయంత్రం 5:30 నుండి 7 గంటల వరకు శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి తిరుకళ్యాణం నిర్వహించారు.

రాత్రి 7:00 గంటలకు శ్రీవారి తిరుమాడ వీధి ఉత్సవం (తిరుచ్చి సేవ) రాత్రి 8 గంటలకు ఏకాంత సేవతో సంపూర్ణమైనట్టు ఆలయ అధికారి నారాయణ రాజు, గోవిందగిరి శ్రీవారి సేవా బృందం సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు. తితిదే బోర్డు మెంబర్ మునికోటేశ్వరరావు, ఆలయ అధికారులు నారాయణరాజు, రూపసాయి, ఆలయ అర్చకులు శ్రీగోవర్ధనం శ్రీమణికంచార్యులు, దీవి పార్థశ్రీనివాస్, వేద పండితులు సాయిరామ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏజెన్సీ ప్రాంతంతో పాటు ఇతర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక బోట్ క్లబ్ ఉమర్ అలీషా విగ్రహం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మజ్జిగ చలివేంద్రాన్ని కళావేదిక గౌరవ సలహాదారులు డా.తురగా సూర్య రావు ప్రారంభించారు. అమ్మ కవి కొండేపూడి తాతబ్బాయి రచించిన కుసుమాక్షరాలు తేటగీతి సంపుటి డాక్టర్ ఉమర్‌అలీషా పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు ఆవిష్కరించగా తొలి ప్రతి తురగా సూర్యారావు అందుకున్నారు. ఎన్టీఆర్ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ కవి కొండేపూడి తాతబ్బాయి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్.ఎల్లమాంబ, శ్రీశ్రీ కళావేదిక గౌరవ సలహాదారులు తురగాసూర్యరావు, ఉమర్ అలీషా పీఠం కన్వీనర్ పి.సూరిబాబు, కాకినాడ రూరల్ డివిజన్ ఎల్లమాంబ, లక్ష్మీ, కె.వీరభద్రరావు ఎస్.కె. భాషా, రిటైర్డ్ సహాయ పోస్ట్ మాస్టర్ జి.వి.లక్ష్మీ నారాయణ, ఎస్.సూర్యనారాయణ, కార్యదర్శి, టి.విజయరత్నం, కార్యదర్శి,టి. ప్రసన్నకుమార్, సభ్యులు డాక్టర్ వేదులశ్రీరామ్ శర్మ (శిరీష), ఎం.వి. లక్ష్మణరావు, శ్రీశ్రీ కళావేదిక కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమం





కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.28.05.2025 బుధవారం సాయంత్రం సెనేట్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) 102వ జయంతిని పురస్కరించుకుని జెఎన్‌టియుకె అధికారులు, బోధనేతర సిబ్బంది ఆయనకు ఘన నివాళులర్పించారు. జెఎన్‌టియుకె రెక్టార్ ప్రొ.కెవి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త ఎన్‌టిఆర్ అని పేర్కొన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే ఎన్‌టిఆర్ గారు అవలంభించిన క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రారంభించడంతో పాటు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు స్త్రీ విద్య, మహిళలకు ఆస్తి హక్కు, 33శాతం రిజర్వేషన్, మధ్యాహ్న భోజనం, పేదలకు ఇళ్లు, ఉచిత విద్యుత్, మద్య నిషేధం, వరకట్న నిషేధంతో పాటు మండల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు వద్దకు పరిపాలనను చేరువ చేశారన్నారు. ఎన్‌టిఆర్ అసాధారణ జీవితం, ఆయన దూరదృష్టి కలిగిన నాయకత్వం, కళాత్మక ప్రతిభ, తెలుగు ప్రజల పట్ల నిబద్ధత తెలుగు రాష్ట్రాలపై చెరిగిపోని ముద్ర వేశాయన్నారు. తెలుగు వారికి జాతీయస్థాయిలో గుర్తింపును ఇచ్చితెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటారన్నారు. తెలుగుజాతి సగౌరవంగా నిలబడేలా పేదల ఆకలి తీర్చడానికి కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్‌లు, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలో రహదారుల వెంబడి పేరుకుపోతున్న వ్యర్థాలు

– పట్టించుకోని అధికారులు

– రోగాల బారిన పడుతున్న ప్రజలు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం మండలంలోని అతిపెద్ద గ్రామం ర్యాలీ మేజర్ పంచాయతీ సమస్యలకు నిలయంగా మారింది. రోడ్ల వెంబడి చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో పాటు మురుగు కాలవలలో మురుగునీరు తాండవం చేస్తుంది. దీంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. అయినాఅధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల గ్రామంలో ఒకరికి డెంగీ వ్యాధి నిర్ధారణ అయినప్పటికీ పారిశుద్ధ్య పరిస్థితుల్లో ఎటువంటి మార్పు రాలేదు. తూతూ మంత్రంగా శానిటేషన్ చేసి మమ అనిపించారు.దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెత్తంతా వంతెనలు, ముఖ్య కూడలిలో పడేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. మురుగు కాలవల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నిలవ ఉండడంతో మురుగునీరు ముందుకు సాగడం లేదు. దీంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. కనీసం పాగింగ్ చేస్తున్న దాఖలాలు లేవు. గ్రామంలో బుల్లయ్య రేవు, పిడక వారి వీధి, వెంకటేశ్వర నగర్, హై స్కూల్ సెంటర్, దళితపేట రోడ్లు డంపింగ్ యార్డ్ లను తలపిస్తున్నాయి. సంపద కేంద్రం ఉన్న ప్రయోజనం లేకుండా ఉంది.దానికి తాళం వేసి ఊరుకున్నారు. సంపద సృష్టించడం లేదు. దీనికి సంబంధించిన రిక్షాలు కూడా తుప్పు పట్టి పాడైపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వెంకన్న అన్నదాన తాత్కాలిక షెడ్డు నిర్మాణంతో తీరనున్న వెతలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన పథకంలో అన్న ప్రసాదం స్వీకరించడానికి నానా ఇబ్బందులు పడుతున్న తరుణంలో దేవస్థానం అధికారులు తాత్కాలిక అన్నదాన షెడ్‌ను నిర్మిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాత్కాలిక షెడ్డు ఒకటి నేలమట్టం అవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే అదే షెడ్డులో వంటలు పూర్తి చేసేందుకు స్టీమ్ పరికరాలు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్రాగునీరు,మరుగుదొడ్లసౌకర్యం కూడా కల్పించామని ఆయన చెప్పారు. అలాగే ఇదే ప్రదేశంలో శాశ్వత అన్నదాన భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఇందుకోసం దాతలు కూడా విరాళాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు.

# నేడే కూచిపూడి యక్షగాన ప్రదర్శన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ వాగ్గేయకార మండపం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆశీస్సులతో స్థానిక సర్పవరం శ్రీభవానీసమేత నీలకంటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వాగ్గేయకార మండపంలో గురువారం సాయంత్రం 6:30 గంటల నుండి పార్వతీ కళ్యాణం కూచిపూడి యక్షగాన నృత్య ప్రదర్శన జరుగుతుందని అంతర్జాతీయ సంగీత విద్వాంశాలు పెద్దాడ సూర్యకుమారి తెలిపారు.

ధవలేశ్వరునికి చెందిన శ్రీ సిద్ధేంద్ర కూచిపూడి కళాక్షేత్రం నిర్వాహకులు డాక్టర్ పసుమర్తి శ్రీనివాస శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన మహనీయుడు ఎన్టీఆర్




**– కాకినాడ సిటీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

**కాకినాడ, మేజర్ న్యూస్** : సినీ, రాజకీయ రంగాలలో ధ్రువతారగా వెలిగి తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన మహనీయుడు విశ్వవిఖ్యాత నట సర్వభూముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదులు సాయిబాబా, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మాజీ కార్పొరేటర్ పలివల రవి ఆనంతకుమార్ పేర్కొన్నారు.

నందమూరి తారక రామారావు 102వ జయంతిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము, జిల్లా పరిషత్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ నందు పెద్ద ఎత్తున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతచెరువు సెంటర్, దుమ్ములపేట, పరలోవపేట, సంజయ్ నగర్, కొత్తపేట కామేశ్వరి నగర్, పేర్రాజుపేట, ప్రెజర్ పేట, జై రామారావు పేట, భవనారాయణ సెంటర్ ల నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటన సార్వభౌమునిగా అటు చలనచిత్ర సీమకు, తెలుగు నాట రాజకీయ చైతన్యాన్ని తగిలించిన నాయకునిగా ఇటు రాజకీయ రంగానికి వన్నెతెచ్చిన తెలుగు వెలుగు నందమూరి తారక రామారావు అని, ప్రతి పేద కుటుంబానికి ఉండడానికి నీడ కట్టుకోవడానికి గుడ్డ, తినడానికి తిండి అందించాలని లక్ష్యంతో ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రతి పేదవర్గానికి పథకాలు అందించిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని, ఆయన ఆశయాలతో ఆయన అడుగుజాడల్లో నేడు చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద వర్గాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతా పేర్రాజు, గుజ్జు లక్ష్మణరావు, బొబ్బిలి గోవిందు, ఎం.ఎ.సయిద్, ఆరదాడి శివ, గెద్దం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, మోసా పేతురు, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, వడిశెల దాలమ్మా, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని, గోపిశెట్టి బూరయ్య, పోలిపల్లి జగన్, బుంగ నాగరాజు, పిర్ల రాంబాబు, సంఘాని నాగూర్, మేడిశెట్టి చిన్ని, మల్లాడి లోవరాజు, కొలా ఎల్లారావు, షేక్ కసుమూరు, మాదే ఆంద్రియా, బొడ్డు సద్గురు, షేక్ అన్వర్, మద్దూరి బాలకృష్ణ, విస్సంశెట్టి బాబ్జి, పాలేపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన జమ్మలమడక



**కాకినాడ, మేజర్ న్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడక నాగమణి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనను వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

తమ పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రాజీలేని పోరాటం చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ పునరుత్తేజానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి



**అమలాపురం, మేజర్‌న్యూస్** : సినిమా థియేటర్ల యాజమానులు సినిమా ఆటోగ్రఫీ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించి హైజినిక్‌గా థియేటర్లను అన్ని అనుమతులతో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతిఅన్నారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పట్టణంలోని సినిమా థియేటర్ల తనిఖీ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఆ మేరకు స్థానిక శేఖర్ థియేటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్లలో ఆహార పానీయాల అధిక ధరలు, అపరిశుభ్రతలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ థియేటర్ యాజమానులుపారిశుద్యాన్ని మెరుగుపరుస్తూహైజినిక్‌గా నిర్వహించాలని సూచించారు. స్నాక్స్ వంటి ఆహార పానియాల రేట్లు పెంచకుండా విక్రయించాలని సూచించారు. థియేటర్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

సినిమా థియేటర్ల నిర్వహణ తీరును తనిఖీ నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. థియేటర్ లైసెన్స్, ఫైర్ లైసెన్స్, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, సినిమా టికెట్ల, పానీయాల ధరలు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించినట్లు చెప్పారు. అగ్నిమాపక యంత్రాలు, థియేటర్‌లో నిర్వహణ వ్యవస్థ ఆటోమేటిక్, మాన్యు వల్‌గా పనిచేసే ఎలక్ట్రిక్ ఫైర్ అలారం సిస్టమ్,వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం వంటి పలుఅంశాలపై తనిఖీలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. పానీయాలు, టికెట్లు నిర్దేశిత ధరల కంటే అధిక ధరకు అమ్మరాదన్నారు. థియేటర్ కాంప్లెక్స్‌లో మహిళల మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించి, చిన్న చిన్న లోపాలను గుర్తించి పరిష్కారదిశగా తగుచర్యలుగైకొనాలని యాజమాన్యాలను ఆదేశించారు. ఆహార, పానీయాలధరలపై నియంత్రణ ఉండాలనీ, టికెట్ల ధర పెంపుపై ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, సినిమాహాళ్ల నిర్వహణ పకడ్బందీ గా ఉండాలన్నారు. తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక తాహసిల్దార్ అశోక్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వో ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలవలో ఉప్పు నీరు

**– పట్టించుకోని నీటి పారుదల శాఖ**



**అల్లవరం, మేజర్ న్యూస్** : పంట కాలవలోఉప్పునీరు ప్రవహించడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. బెండా నెంబర్ 1 మరియు 2 పంట కాలవలోకి ఉప్పు నీరు కెరటాలు వేయడం తో రైతులు తొలకరి పంట ఎలాగ సాగు చేసేదని దిక్కుతోచని స్టితిలో రైతులు ఉన్నారు. పంట కాలవల లోకి నీరు విడుదల చేయకుండానే ఉప్పు నీరు రావడానికి ప్రధాన కారణం డ్యామ్ లకు రిపేర్ చేయకపోవడమే ఉప్పు నీరు ప్రవహిస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. గోపాయిలంక నుండి గోడి, గోడిలంక, మొగళ్లమూరు, బెండమూరులంక, తుమ్మలపల్లి, కొమరగిరిపట్నం, పంట కాలవల్లో నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఉప్పు రావడానికి ప్రధాన కారణం అని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారలేదని తెలుపుతున్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో పంట కాలువలకు మహార్ధస పడుతుందని అనుకున్నామని కానీ, నాయకులు, అధికారులు తీరు మారలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికయినా పల్లం డ్యామ్, మెరకు డ్యామ్, తుమ్మలపల్లి డ్యామ్, చుంచుల డ్యామ్ రిపేర్‌లు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. మే నెల పూర్తి అవుతున్న వరి కోతలు పూర్తి అవ్వలేదని దీనికి ప్రధాన కారణం నీటి పారదల శాఖ అధికారులు అని అన్నారు. జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు న్యాయం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం స్పందించి ఈ పంట కాలవలపై తగు చర్యలు తీసుకోవాలని కోరి ప్రార్థిస్తున్నారు.

## కాకినాడ ఐడిఏ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన జాతీయ ఋుతు పరిశుభ్రత దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ వద్ద కాకినాడ ఐడిఏ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన జాతీయ ఋుతు పరిశుభ్రత దినోత్సవం సంధర్భంగా డా. శ్రీవల్లి చే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఏ సిడిహెచ్ కన్వీనర్ డా. శ్రీవల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 28న జాతీయ ఋుతు పరిశుభ్రత దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ రోజు ఋుతు పరిశుభ్రత గురించి నిశ్శబ్దాన్ని విచ్ఛిన్నం చేయడానికీ, అవగాహన పెంచడానికీ, సామాజిక కళంకాలను తొలగించడానికీ సహాయపడుతుందని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్లకు పైగా మహిళలు మరియు బాలికలకు ఋుతు పరిశుభ్రత సౌకర్యాలు సరైన రీతిలో అందుబాటులో లేకపోవడం వల్ల ఈరోజు చాలా కీలకం అని, ఈ ఋుతు పరిశుభ్రత వారి ఆరోగ్యం, విద్య మరియు మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుందని, దుస్తులు మార్చుకోవడానికి పరిశుభ్రమైన మరియు సురక్షితమైన స్థలాలు ఉండటం, సబ్బు మరియు నీటితో కడుక్కోగల సామర్థ్యం మరియు ఉపయోగించిన ఋుతు ఉత్పత్తులను పరిశుభ్రంగా పారవేయడం వంటివి ఇందులో భాగమని తెలిపారు. ముఖ్యంగా, ఋుతుస్రావాన్ని గౌరవంగా మరియు అసౌకర్యం లేదా భయం లేకుండా నిర్వహించడానికి విద్యా ప్రతిజ్ఞానం చాలా అవసరమని అన్నారు. విద్య మరియు అవగాహన పెంచడం ద్వారా, ఈ దినోత్సవం బాలికల మరియు మహిళల విద్య, ఆరోగ్యం మరియు మొత్తం జీవిత అవకాశాలపై పేలవమైన ఋుతు ఆరోగ్యం మరియు పరిశుభ్రత యొక్క ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి దోహదపడుతుందని ఋుతుస్రావం పట్ల విధానం, సౌకర్యాలు మరియు సామాజిక దృక్పథాలలో మెరుగుదలల కోసం చర్య తీసుకోవడానికి ఇది పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడఐడిఏ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ, డా. నాగేంద్ర, డా. సిరాజ్, అడబాల రత్న ప్రసాద్, రెడ్నం రాజ, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలి



– ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
– విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి
– ప్రజారోగ్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**కాకినాడ, మేజర్‌న్యూస్** : ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానం ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ టీచర్స్ హెూం లో ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో "ప్రభుత్వ వైద్య కళాశాలలు – ప్రైవేటీకరణ" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక నగర కన్వీనర్ పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన నేపథ్యంలో 5 వైద్య కళాశాలలు ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం పి4 విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నించడం ప్రమాదకరమన్నారు. ఇప్పటికే 70 శాతం వైద్యం, వైద్య పరీక్షలు ప్రైవేటు పరం కావడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వమే వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే వైద్యంలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతోందని, అదేవిధంగా వైద్యం పూర్తిగా సరుకుగా మారిపోతుందన్నారు. అందువల్ల ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. ప్రముఖ వైద్యులు డా.గోపినాథ్ మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పి.హెచ్.సి., సి.హెచ్.సి. లలో సేవలు మెరుగుపరచడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రైవేటుగా ప్రారంభమై ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఈ నేపథ్యాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు గమనించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజాసంఘాల నాయకులు జి.ప్రభాకర వర్మ, కె. సత్తిరాజు, ఎం.ఎ.స్వామి, చంద్రమళ్ళ పద్మ, జి.స్వామి నాయుడు, మహ్మద్ ఇబ్రహీం, కెవివి నగేష్, జిఎస్ వర్మ, మలక వెంకట రమణ, పద్మనాభం, హరనాథ్, రామకృష్ణ, సూర్యనారాయణ, వెంకటేష్ , ఎ.ఆర్.సి. వర్మ, మేడిశెట్టి వెంకటరమణ తదితరులతో పాటు వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి దుంపల ప్రసాద్ ఆహ్వానం పలుకగా పలివెల వీరబాబు వందన సమర్పణ చేశారు.

# స్వస్థలానికి రాజేంద్రప్రసాద్ భౌతికకాయం




**అమలాపురం, మేజర్‌న్యూస్** : అల్లవరం మండలం వీరన్న మెరక గ్రామానికి చెందిన బద్దె సుధా స్థానిక కలెక్టరేట్లోని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌కి వచ్చి తన భర్త బద్దే రాజేంద్రప్రసాద్ చనిపోయాడని అంటున్నారు నాకు వివరాలు తెలియడం లేదు అని చెప్పగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులు ఏపీ ఎన్నార్టీ ద్వారా భారత రాయబారి కార్యాలయం వారిని సంప్రదించగా, దీనిపై పూర్తిగా విచారించిన భారత రాయబార కార్యాలయం ప్రతినిధులు వివరణ ఇస్తూ బద్దే సుధ, భర్త రాజేంద్ర ప్రసాద్ (పాస్‌పోర్ట్ నెంబర్ వి9142120 కలిగి ఉన్నవారు) యొక్క మరణాన్ని తెలియజేస్తూ చింతిస్తున్నామని తెలిపారు.

వారు 20.05.2025న ఉమెన్ రాజ్యంలోని సూర్ పట్టణంలో ఆత్మహత్య చేసుకొని మృతిచెందారు.

రాజేంద్రప్రసాద్ నసీర్ అబ్దుల్లా సయిద్ ఖమిస్ అల్ అరైమీ స్పాన్సర్‌షిప్‌లో ఉండేవారు. భారత రాయబారి కార్యాలయం వెల్లడించింది. రాజేంద్ర ప్రసాద్ మృతదేహాన్ని భారత్‌కు తరలించడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు సహకారంతో ఇండియాలోని స్వగృహానికి చేర్చడం జరిగిందని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మేనేజర్ తెలియచేశారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి



– ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు
– మహానాడు బహిరంగ సభకు తరలివెళ్తున్న టీడీపీ శ్రేణులు

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : ప్రపంచంలో తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ఇచ్చి గౌరవించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని నియోజకవర్గంలోని పలువురు టిడిపి నేతలు కోరారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే, కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, అనంతలక్ష్మి ఆదేశాలతో నియోజకవర్గంలో కాకినాడ రూరల్, కరప మండలాల్లో సర్పవరం, తూరంగి, కొవ్వాడ, ఇంద్రపాలెం, స్వామినగర్, గొర్రిపూడి, వేలంగి, గురజనపల్లి, కరప, పేపకాయలపాలెం నాయకులు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కేక్‌కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి బుంగా సింహాద్రి, టీడీపీ నాయకులు మద్దూరి స్వామి, గండి వెంకటేశ్వరరావు,కాళ్ళశ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పేద ప్రజల అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని నేతలు కొనియాడారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రదాత ఎన్టీఆర్ అని, సినిమా రంగంలో ఎన్నో పాత్రలకు జీవం పోసి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. నియోజవర్గం నుండి ఇప్పటికే కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కడపలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహానాడుకి పలువురు కీలక నేతలు తరలి వెళ్లారని, కాకినాడ రూరల్ కరప మండలంకి సంబంధించి నాయకులు, కార్యకర్తలు గురువారం జరిగే మహానాడు భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్నామన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో స్వీట్లు, పండ్లు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొరబాబు, కన్నారావు, గోవింద్, ఎలగ లోవరాజు, పంపన బుజ్జి, కాళ్ళ శ్రీనివాస్, రామ సత్యనారాయణ,పాలికసతీష్,కమ్మ శ్రీనివాసరావు,జక్కి అప్పన్న, అంజిబాబు, బొజ్జా భవాని, గొల్లపల్లి లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిరోజు యోగా... ఆరోగ్యానికి బాట..



–ఎంపీడీవో చంద్రశేఖర్

**జగ్గంపేట, మేజర్ న్యూస్** : ప్రతిరోజు యోగ ఆరోగ్యానికి బాట అని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్య పరిచేందుకు ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట తాసిల్దార్ జేవియర్ రమేష్,ఎంపీడీవో చంద్రశేఖర్, సిడిపిఓ పూర్ణిమ, ఎంఈఓ ఆర్ స్వామి, పిఓపిఆర్డి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి శివ, వైద్య అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా యోగాంధ్ర ర్యాలీ పాల్గొన్నారు. జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి కాకినాడ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి, మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించారు. పలు యోగాసనాలు వేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని న్నారు. ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని,ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఈనెల 21వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామాలలో యోగాసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిఏ డీఎస్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

–హాజరై కేక్ కట్ చేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : కడప కృష్ణ ఇన్ హెూటల్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి డి ఎస్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిలుగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. కాట్రావులపల్లి ఎం ఎన్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో కాకరపల్లి కామేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా జ్ఞాపిక అందించారు. అనంతరం మహానాడుకు వెల్లిన ప్రతినిధులందరూ ప్రసాద్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, అడపా భరత్ బాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, కురుకూరి చౌదరి, కంచుమర్తి రాఘవ, కందుల వినయ్, విజయ్, పాలకుర్తి ఆదినారాయణ,వెంపాటి రాజు, గల్లా రాము, మహిళా శక్తి సభ్యులు పాల్గొన్నారు.